# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల్లో వేగం పెంచాలి.

## నిర్దేశిత గడువులో లక్ష్యాల సాధనే ధ్యేయం కలెక్టర్ విజయ కృష్ణన్ కీలక ఆదేశాలు.






**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 01:** జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసి నిర్దేశిత గడువులో లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రజా వినతులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలల క్రితం పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇంకా కొందరికి అందలేదని అర్జీలు వస్తున్న నేపథ్యంలో, మిగిలిన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ పూర్తి చేయాలని ఎమ్మార్వోలు, వీఆర్వోలకు ఆదేశించారు.
గ్రౌండ్ సర్వే సమయంలో భూ సాగు విస్తీర్ణం, కుటుంబ వివరాలు, సంబంధిత పత్రాల పరిశీలనతో పాటు ఈ-కేవైసీ ద్వారా ఆధార్ నంబర్, డాక్యుమెంట్ నంబర్‌లను ధృవీకరించి మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ మాట్లాడుతూ, ఈ-కేవైసీ, మన మిత్ర, క్రాప్ బుకింగ్, ఓడీఎఫ్ గ్రామాలు, డీఆర్‌డీఏ కార్యక్రమాలు, స్వచ్ఛాంధ్ర తదితర ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఎస్ఐఆర్ ఫారాల సేకరణ, ఇంటింటి సర్వే పురోగతిని మండలాల వారీగా సమీక్షించి, గడువు లోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.
అర్హులైన ప్రతి ఓటరికి సంబంధించిన వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలని, ఇంటింటి సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలని తెలిపారు. బిఎల్ఓ లతో పాటు వీఆర్వోలు కూడా క్షేత్రస్థాయిలో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. సందేహాలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. అలాగే గృహ నిర్మాణాలు, పీఎం సూర్య ఘర్ యోజన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
ఇన్‌చార్జి డీఆర్ఓ వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి నిర్దేశిత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ఓడీఎఫ్ హోదాను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, ఇన్‌చార్జి డీఆర్ఓ వై. శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో మూడు పువ్వులు, ఆరుకాయలుగా సంక్షేమం, అభివృద్ధి ప్రత్తిపాటి.

- ప్రతినెలా 1న పేదల కుటుంబాల్లో సంక్షేమ పండగ సంబరాలు : ప్రత్తిపాటి.
- రాష్ట్రంలో 80 శాతం కుటుంబాలకు ఏదో ఒక రూపంలో ప్రభుత్వ లబ్ధి.
- వర్గాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నారు ముస్తాక్ అహ్మద్.







**చిలకలూరిపేట, పెన్ సత్తా, జులై 01:**చంద్రబాబు పాలనలో అమలవుతోన్న సంక్షేమం, అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, మూడు పువ్వులు, ఆరు కాయలు చందంగా అమలవుతున్న ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి మరే రాష్ట్రంలోనూ లేదని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.
బుధవారం ఆయన రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి చిలకలూరిపేట పట్టణం లోని 11, 29 వార్డుల్లో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరువురు నాయకులు పేదల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్తిపాటి, ముస్తాక్ అహ్మద్ విలేకరులతో మాట్లాడారు. చివరిగా ప్రత్తిపాటి స్థానిక కూటమి నాయకులతో కలిసి యడ్లపాడు, నాదెండ్ల గ్రామాల్లో సామాజిక పింఛన్లు పంపిణీ చేసి, పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాదెండ్లలో సీసీరోడ్ల నిర్మాణం, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో దాదాపు 1.40 కోట్ల రేషన్ కార్డులున్న కుటుంబాలుంటే.. 65 లక్షల పైచిలుకు కుటుంబాలకు సామాజిక పింఛన్లు అందుతున్నాయని, ఇతరులకు వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతోందని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రప్రజల్లో 80 శాతం మందికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ఒక్క చిలకలూరిపేట పట్టణం లోనే ప్రతినెలా రూ.4.75 కోట్లను పింఛన్లు రూపంలో అందిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు పాలన పేదలకు వరం..చంద్రబాబు పాలన నిజంగా పేదలకు వరమని, జగన్ అసమర్థ పాలనతో ఐదేళ్లపాటు అభివృద్ధి, సంక్షేమానికి దూరమైన పేదలు, నేడు కూటమి ప్రభుత్వంలో సంతోషంగా జీవిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని సంక్షేమాన్ని చంద్రబాబు ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రతి వర్గం మేలు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల అదృష్టమని ప్రత్తిపాటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు, వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలతో ప్రజలకు అన్నిరకాల మౌలిక వసతుల కల్పనతో పాటు, పెట్టుబడుల సాధనలో రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వర్గాలు, పార్టీలు, ఓట్లకు అతీతంగా ప్రత్తిపాటి సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నారు ముస్తాక్ అహ్మద్. ప్రతినెలా 1 న రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో పండుగ వాతావరణం కనిపిస్తోందని, చంద్రబాబు నాయకత్వ సమర్థతకు ఇది నిదర్శనమని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్ అభిప్రాయపడ్డారు. దేశంలో ఇంత భారీస్థాయిలో సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీయేనని, ఇది చంద్రబాబుకు తప్ప మరెవరికీ సాధ్యం కాని ప్రజా విజయమని అహ్మద్ తెలిపారు. పేదరికం లేని రాష్ట్రసాధన దిశగా అడుగులేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ప్రజలు ఎప్పుడూ అండగా నిలవాలన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఓట్లు, వర్గాలు, పార్టీలకు అతీతంగా ప్రత్తిపాటి, అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నారని అహ్మద్ కొనియాడారు. ప్రత్తిపాటి పై ప్రజలకున్న అభిమానం, ఆత్మీయత వారి ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజల సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరే అందుకు నిదర్శమని, ఓట్లు, పార్టీలతో తనకు పనిలేదని, నియోజకవర్గ అభివృద్ధే తనకు ముఖ్యమని ప్రత్తిపాటి బహిరంగంగానే చెబుతున్నారని అహ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# గన్నవరం సెంటర్‌లో మాజీ ప్రధానుల విగ్రహాల పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు.



- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసిన కాంగ్రెస్ నాయకులు.
- గన్నవరం మెయిన్ సెంటర్‌కు మరింత శోభ తీసుకురానున్న మాజీ ప్రధానుల విగ్రహాలు.

**గన్నవరం, పెన్ సత్తా, జులై 01:** ప్రధాన కూడలి అభివృద్ధి, సుందరీకరణ పనుల సందర్భంగా తొలగించిన భారత మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాల పునఃప్రతిష్ఠకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు తెలిపారు. ఈ అంశం పై ఏఐసీసీ సభ్యులు ధనేకుల మురళీమోహన రావు, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వెలిసెల సుబ్రహ్మణ్యం బుధవారం విజయవాడ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో యార్లగడ్డ వెంకట్రావును మర్యాద పూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా విగ్రహాల ప్రతిష్ఠ కోసం ఎమ్మెల్యే యార్లగడ్డ సొంత నిధులతో ఏర్పాటు చేసిన దిమ్మ వద్ద మాజీ ప్రధానుల విగ్రహాలు ప్రతిష్ఠించేందుకు సిద్ధం చేశామని వారు ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో గన్నవరం మెయిన్ సెంటర్ అభివృద్ధి, రోడ్డు సుందరీకరణ పనుల నేపథ్యంలో తొలగించిన ఈ విగ్రహాలను కూడా సొంత నిధులతో తిరిగి ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులే స్వయంగా ఈ బాధ్యతను తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. విగ్రహాల పునఃప్రతిష్ఠ, ఆవిష్కరణ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విగ్రహాల పునఃప్రతిష్ఠకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాల ఆవిష్కరణతో గన్నవరం మెయిన్ సెంటర్‌కు మరింత శోభ చేకూరుతుందని వారు పేర్కొన్నారు.

# ఎంజేపీ బాలికల పాఠశాలను పరిశీలించిన అనగాని, సవిత





**పెనుకొండ, పెన్ సత్తా, జులై 01**: మండలం రాంపురం లోని ఎంజేపీ బాలికల పాఠశాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి రాష్ట్ర మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని తరగతి గదులు, వసతి గృహం, భోజనశాల తదితర సౌకర్యాలను పరిశీలించిన మంత్రి సవిత విద్యార్థినులతో ఆప్యాయంగా మాట్లాడారు. పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాల గురించి అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం అవసర మైన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. అలాగే విద్యార్థినులు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థిని తన లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం నూతన ఎంజేపీ పాఠశాల భవన నిర్మాణం కోసం 10 ఎకరాల స్థలాన్ని కేటాయించిన కూటమి ప్రభుత్వానికి, నారా లోకేష్ కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కి, స్థానిక మంత్రి సవిత కి విద్యార్థినులు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వీరు పేర్కొన్నారు.

# ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడడమే తెదేపా లక్ష్యం పరిటాల

- పింఛన్ల పంపిణీలో దేశంలో ఏపీ టాప్. పరిటాల శ్రీరామ్.
- జగన్ రెడ్డి 10లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు.
- పేదవారి సేవలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్.





**ధర్మవరం, పెన్ సత్తా, జులై 01:**దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పింఛన్ల పంపిణీ జరుగుతోందని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలం పరిధి లోని కునుతూరు గ్రామంలో టీడీపీ నేతలతో కలిసి పేదవారి సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పింఛన్లు అందుకునే ప్రతి ఒక్కరి కళ్లలో ఈ రోజు ఆనందం కనిపిస్తోందన్నారు. గతంలో ఎప్పుడు పింఛన్లు అందిస్తారో తెలిసేది కాదని. ఇప్పుడు అధికార యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్న పింఛన్లు క్రమం తప్పకుండా అందిస్తున్నామని. 1 వ తేది ఆదివారం వస్తే ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ జరుగుతోందన్నారు. తొలి రోజే 95 శాతం మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. జగన్ రెడ్డి 10 లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోయాడన్నారు. సీఎం చంద్రబాబు తన అనుభవంతో రెండేళ్ల లోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని, అధికారం లోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచారన్నారు. ఓ వైపు సంక్షేమం, ఇంకో వైపు అభివృద్ధి సమానంగా జరుగుతోందన్నారు. రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వస్తున్నాయని, ఇది ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమర్ధత వల్లే జరుగుతోందన్నారు. పుట్టపర్తి ప్రాంతంలో 5 వ జనరేషన్ యుద్ధవిమానాల తయారీ పరిశ్రమ వచ్చిందంటే అది ఉమ్మడి అనంతపురం జిల్లాకే గర్వకారణమన్నారు. అంతే కాకుండా గ్రామంలో కింది స్థాయి నాయకుని దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు వస్తాయని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత ఉండి కూడా తొలగించిన వాటిని కూడా పునరుద్ధరిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## ఉద్యోగుల జిల్లా కేటాయింపులో సీనియారిటీ, ప్రభుత్వ మార్గదర్శకాలే ప్రామాణికం.

- 2025 ముసాయిదా మార్గదర్శకాల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్.



**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 01:** రాష్ట్ర ప్రభుత్వం 2025 లో విడుదల చేసిన ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా కేటాయింపు ముసాయిదా మార్గదర్శకాల పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ నిర్వహించారు. 13 ఉమ్మడి జిల్లాల స్థానంలో 26 కొత్త జిల్లాలు, నాలుగు పాత జోన్ల స్థానంలో ఆరు కొత్త జోన్లు ఏర్పడిన నేపథ్యంలో ఉద్యోగుల జిల్లా, జోనల్, మల్టీ జోనల్ కేటాయింపులు ప్రభుత్వ ఉత్తర్వులు, కేడర్ సీనియారిటీ, ప్రిఫరెన్షియల్ కేటగిరీలు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగానే చేపడతామని తెలిపారు.

ప్రస్తుతం ఉద్యోగి ఏ జిల్లాలో పనిచేస్తున్నారో, ఆ జిల్లా గతంలో ఏ ఉమ్మడి జిల్లాలో భాగంగా ఉండేదో దానినే ప్రాతిపదికగా తీసుకుని సీనియారిటీ జాబితాలు రూపొందిస్తారని కలెక్టర్ వివరించారు. ఉమ్మడి జిల్లా నుంచి విడిపోయిన అన్ని కొత్త జిల్లాల్లోని సంబంధిత కేడర్ ఉద్యోగుల సీనియారిటీని పరిగణన లోకి తీసుకుని ఒకే జాబితా రూపొందించి, దాని ఆధారంగానే జిల్లా కేటాయింపులు చేపడతారని చెప్పారు. ఉమ్మడి జిల్లా లోని పోస్టులను ఆయా కొత్త జిల్లాలకు ప్రభుత్వం కేటాయిస్తుందని, జిల్లాల వారీగా ఖాళీల వివరాలు ఎంపిక ప్రక్రియ ప్రారంభానికి ముందే ప్రకటిస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న ప్రిఫరెన్షియల్ కేటగిరీలకు పూర్తి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా జిల్లా ఆప్షన్లు నమోదు చేయాలని, ఆప్షన్లు ఇవ్వని ఉద్యోగులను ప్రభుత్వం ఖాళీలు ఉన్న జిల్లాలకు కేటాయించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లా ఏ ఉమ్మడి జిల్లాలో భాగమో, ఆ ఉమ్మడి జిల్లా నుంచి ఏర్పడిన అన్ని కొత్త జిల్లాలకు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. స్థానిక జిల్లా ఆధారంగా కాకుండా కేవలం కేడర్ సీనియారిటీ ఆధారంగానే కేటాయింపులు జరుగుతాయని స్పష్టం చేశారు. గతంలో ఒక ఉమ్మడి జిల్లా లోని మండలాలు మరో ఉమ్మడి జిల్లాలో విలీనమైన సందర్భాల్లో, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆ మండలాలు కలిసిన ప్రస్తుత జిల్లాలకు కూడా అర్హులైన ఉద్యోగులు ఆప్షన్లు ఇచ్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రస్తుతం స్వస్థల జిల్లాలో కాకుండా ఉమ్మడి జిల్లాలోని మరో జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సీనియారిటీ ఆధారంగా స్వస్థల జిల్లాకు వెళ్లే అవకాశం ఉండొచ్చని, అయితే అది ఖాళీలు, సీనియారిటీ పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లానే ఎంపిక చేసుకుని అదే జిల్లా కేటాయింపుగా వస్తే కొత్త పోస్టింగ్ అవసరం ఉండదని, అదే స్థానంలో కొనసాగుతారని చెప్పారు. వేరే జిల్లా కేటాయింపైతే తప్పనిసరిగా అక్కడ విధుల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. భార్యా భర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే ముందుగానే సమన్వయంతో జిల్లా ఆప్షన్లు ఎంపిక చేసుకోవడం ఉత్తమమని సూచించారు. స్పౌజ్ కేటగిరీ ద్వారా భవిష్యత్తులో అవకాశం కల్పించే అంశం ఖాళీల లభ్యత, ప్రభుత్వ నిర్ణయాల పై ఆధారపడి ఉంటుందని తెలిపారు.

ఫారిన్ సర్వీస్ కింద ఇతర శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా తమ పేరెంట్ డిపార్ట్‌మెంట్ సీనియారిటీ జాబితాలోనే కొనసాగుతారని, జిల్లా కేటాయింపు అనంతరం ఫారిన్ సర్వీస్ పూర్తయిన తర్వాత కేటాయించిన జిల్లాలోనే విధులు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. సీనియర్ ఉద్యోగులు ఎక్కువగా కోరుకునే జిల్లాలకు ఎంపికైనప్పటికీ, భవిష్యత్తులో పదవీ విరమణల ద్వారా ఏర్పడే ఖాళీలను ప్రభుత్వం నియామకాల ద్వారా లేదా సంబంధిత కేడర్ నిబంధనల ప్రకారం భర్తీ చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియలో స్థానికత కంటే కేడర్ సీనియారిటీ, ప్రభుత్వ మార్గదర్శకాలు, ప్రిఫరెన్షియల్ కేటగిరీలకే అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

జిల్లా కేటాయింపు, జోనల్, మల్టీ జోనల్ కేటాయింపులన్నీ ఇదే విధానంలో అమలవుతాయని పేర్కొంటూ, ప్రతి ఉద్యోగి ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిగా అధ్యయనం చేసి, తమ సీనియారిటీ, కుటుంబ పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆప్షన్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ డీఆర్వో వై. శ్రీనివాసరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి లక్ష్యం





- జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని, మంత్రి సవిత.
- రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు.
- 2029 లోనే కాదు 2049 లోనూ గొడ్డలి పార్టీ అధికారం లోకి రాలేదు అనగాని.
- మహిళా మంత్రి పై వైసీపీ నాయకుల దిగజారిన వ్యాఖ్యలు.
- మంత్రి సవిత పనితీరు పై ప్రశంసలు.
- పని రాక్షసి అంటూ జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని కితాబు.
- పెనుకొండలో రూ.100 కోట్లతో ఇంటింటికీ తాగునీరు మంత్రి సవిత.
- వలస పక్షులవి అడ్డుగోలు విమర్శలు,
- రాజా...అభివృద్ధి కనిపిస్తోందా..?.
- జగన్ పై మంత్రి సవిత పరోక్ష విమర్శలు.
- పెనుకొండలో పెన్షన్ల పంపిణీ చేసిన మంత్రులు అనగాని, సవిత.
- రూ.100.60 కోట్లతో అమృత్ 2.0 పథకానికి శ్రీకారం.

**పెనుకొండ, పెన్ సత్తా, జులై 01:** అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ లక్ష్యం అని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు స్థాపిస్తూ ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం అని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, మంత్రి సవిత అన్నారు.

2029 లోనే కాదు 2049 లో కూడా గొడ్డలి పార్టీ అధికారం లోకి రాలేదన్నారు. రాజధాని అమరావతి పనులను అడ్డుకుంటున్న నేపథ్యంలో ఆ ప్రాంత రైతులు తాడేపల్లి ప్యాలెస్ ముట్టడించడం ఖాయం. అమృత్ పథకం అమలు చేయడం కూడా జగన్ ప్రభుత్వానికి చేతకాలేదు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 14,500 కోట్లతో ఇంటింటికీ తాగునీటి అందిస్తున్నాం. పెనుకొండ పట్టణంలో రూ. 100 కోట్లతో కృష్ణా జలాలను తీసుకొచ్చి తాగునీరు అందిస్తాం' అని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణం లోని ఒకటో వార్డు ఇస్లాంపురంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి మంత్రి సవిత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం పట్టణం లోని రైల్వే బ్రిడ్జి నుంచి ఇస్లాం పురం వరకూ రూ. 55 లక్షలతో చేపట్టిన రోడ్డునిర్మాణానికి భూమి పూజ చేశారు. తిమ్మపురంలో పట్టణంలో ఇంటింటికీ తాగునీటి పంపిణీలో భాగంగా రూ. 100.60 కోట్లతో అమృత్ 2.0 పథకానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 2,711 కోట్లతో 63 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబునాయుడు జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాయలసీమను హార్టీకల్చర్, పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించి పెనుకొండ సహా చుట్టు పక్కల ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే నన్నారు. గతంలో రోడ్డు పై తిరిగే కార్ల పరిశ్రమను తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు ఇప్పుడు దేశ రక్షణకు ఎంతో కీలకమైన యుద్ధ విమానాల పరిశ్రమను పుట్టపర్తిలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ గురుకులాలను ప్రారంభిస్తున్నామని, త్వరలో మరో పది గురుకులాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ గురుకులాల మంజూరులో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ కీలక పాత్ర పోషించారని మంత్రి సవిత కొనియాడారు. పెనుకొండలో నెలకొల్పిన ప్రభుత్వ ఐటీఐకి స్థలం మంజూరు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రికి మంత్రి సవిత విన్నవించారు.

జగన్ రాజా...అభివృద్ధి కనిపిస్తోందా..?.

గతంలో అమృత్ పథకాన్ని వినియోగించు కోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని మంత్రి సవిత మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, అమృత్ 2.0 పథకం ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని నిర్ణయించిందన్నారు. ఇందుకోసం రూ. 14,500 కోట్లు వెచ్చిస్తోందని, అందులో రూ. 100.60 కోట్లతో పెనుకొండలో ఇంటింటికీ కృష్ణా జలాలను తాగునీరుగా అందించనున్నామన్నారు. రాష్ట్రంలో, పెనుకొండలో జరుగుతున్న అభివృద్ధి పై కొందరు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడి నుంచో వచ్చిన వారు ఇక్కడ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాజా.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపిస్తోందా..? అంటూ జగన్ రెడ్డిని ఉద్దేశించి మంత్రి సవిత వ్యాఖ్యానించారు.

నీ ప్యాలెస్ ను ముట్టడించడం ఖాయం...

కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి జగన్, వైసీపీ కుట్ర పన్నుతోందని మంత్రి సవిత మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి రాజధాని అమరావతి పనులను పరుగులు పెట్టిస్తోందన్నారు. అభివృద్ధిని చూసిని ఓర్వలేకపోతున్న జగన్ కుట్ర పన్నుతున్నారన్నారు. రైతుల ముసుగులో అమరావతి పనులను అడ్డుకోడానికి చూస్తున్నారన్నారు. జగన్ కుట్రలను రైతులు గమనిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే...వారంతా తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడించడం ఖాయమని మంత్రి సవిత హెచ్చరించారు.

అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి లక్ష్యం జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని.

రాష్ట్రమంతటా అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి లక్ష్యమని, అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు నెలకొల్పి, ఆయా ప్రాంతాల్లోని యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జగన్ మెప్పుకోసం దళిత సామాజిక వర్గానికి చెందిన హోంమంత్రిపైనా వైసీపీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ప్రస్తుతం ఉన్న 11 సీట్లలో ఒక్క సీటు కూడా రావడం కష్టమేనని అన్నారు. ముస్లిములకు సహా అన్ని వర్గాలకు మేలు కలుగజేసేలా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మంత్రి సవిత పనితీరు భేష్ అంటూ జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రశంసలు కురిపించారు. పెనుకొండ నియోజక వర్గంలో అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కేవలం రెండేళ్ల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలో రూ. 2,400 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. తన నియోజక వర్గంలోనూ ఈ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. మంత్రి సవిత పని రాక్షసి అని, ఆమెకు పెనుకొండ వాసులు అండగా ఉండాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అంతకు ముందు పట్టణం లోని ఇస్లాపురం గ్రామంలో జిల్లా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కారక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఆర్డీవో ఆనంద రావు, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రనిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదముషిడివాడలో నిర్విరామంగా ఆక్రమణలు.

- ప్రభుత్వం ఏదైనా మాకేంంటి లెక్క అంటున్న ఆక్రమణదారులు.
- ఫిర్యాదులున్నా కన్నెత్తి చూడని అధికారులు.
- ప్రభుత్వ స్థలాల ఆక్రమణల పై స్పందన కరువు.
- అధికారుల పై వెల్లువెత్తుతున్న ప్రజాగ్రహం.

**పరవాడ, పెన్ సత్తా, జులై 01:** పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీలో ప్రభుత్వ భూములు, చెరువు స్థలాలు, రహదారి పక్క భూములు వరుసగా ఆక్రమణలకు గురవుతున్నాయి. వీటి పై ఫిర్యాదులు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇటీవల ప్రభుత్వ స్థలంలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన ఆక్రమణ నిర్మాణ పనులు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రధాన రహదారి పక్కనే రాత్రికి రాత్రి రేకులషెడ్డు పుట్టు కొచ్చింది. ఈ ఆక్రమణ పై అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. ఫలితంగా రెవెన్యూ అధికారుల పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు తమ బాధ్యతలను విస్మరించి ఆక్రమణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వీఆర్వో సత్యనారాయణ కూడా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని విమర్శలు ఎక్కువగా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి కైనా రెవెన్యూ జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి పెదముషిడివాడలో కొనసాగుతున్న ఆక్రమణల పై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పరవాడ తహసీల్దార్ కార్యాలయం పై ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా ఉంచి ప్రభుత్వ భూముల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.





- దావాజీగూడెంలో ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.
- దావాజీగూడెంలో 815 మందికి రూ.35 లక్షల పింఛన్లు పంపిణీ.
- గన్నవరం నియోజకవర్గంలో 40,521 మందికి రూ.17.39 కోట్ల పింఛన్లు.
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటాం యార్లగడ్డ.
- పోలవరం--ఏలూరు కాలువ అనుసంధానానికి నిధులు తీసుకొచ్చాం.
- సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మంది పేదలకు వైద్య సహాయం చేశాం.
- జూలై 15 న గన్నవరంలో ఏఐ, మెషీన్ లెర్నింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం.
- హెచ్‌సీఎల్ సహకారంతో యువతకు ఉచిత ఏఐ శిక్షణ యార్లగడ్డ.
- అక్రమ మట్టి తవ్వకాల పై, బాధ్యుల పై కఠిన చర్యలు తప్పవు యార్లగడ్డ.
- గన్నవరాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 95 శాతం స్థానాలు గెలవాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపు.

**గన్నవరం, పెన్ సత్తా, జులై 01:**అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం దావాజీగూడెంలో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి గ్రామం లోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అవ్వలు, తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ స్వయంగా పింఛన్లు అందజేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేయడం సంప్రదాయంగా మారిందన్నారు. గతంలో వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ జరిగేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ల వరకు ప్రజల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, అర్హులకు సకాలంలో పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దావాజీగూడెం గ్రామంలో 815 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన పింఛన్లు పంపిణీ చేశామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా 40,521 మంది లబ్ధిదారులకు రూ.17.39 కోట్ల పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. అర్హత ఉండి ఇంకా పింఛన్లు అందని నిరుపేదల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారని, వచ్చే విడతలో వారికి కూడా పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ఎన్నికల్లో ఈ గ్రామ ప్రజలు తనకు 2,700 ఓట్లకు పైగా మెజారిటీ ఇచ్చారని, అందుకే గ్రామ అభివృద్ధిని ప్రత్యేక బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నానని తెలిపారు. గన్నవరం సీహెచ్‌సీ ఆసుపత్రి అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల ద్వారా ఇప్పటికే రూ.4.50 కోట్లకు పైగా సమీకరించి అభివృద్ధి చేశామని, మరో రూ.2 నుంచి రూ.3 కోట్ల వరకు తీసుకొచ్చి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత శాసనసభ్యుడి కార్యాలయం ఎదురుగా ఉన్న సీహెచ్‌సీ ఆసుపత్రి గతంలో దారుణ స్థితిలో ఉండేదని, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఉండేవని విమర్శించారు. దావాజీగూడెం ప్రధాన రహదారి విస్తరణకు కలెక్టర్ సహకారంతో నిధులు తీసుకొచ్చామని, వ్యాపారులతో స్వయంగా మాట్లాడి వారి సహకారంతో రోడ్డు విస్తరణ చేపట్టామని తెలిపారు. గాంధీ బొమ్మ సెంటర్ ను అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గించామని చెప్పారు. గన్నవరం అంటే ప్రతికూల దృశ్యాలు కాకుండా హెచ్‌సీఎల్, అంతర్జాతీయ విమానాశ్రయం, అభివృద్ధి చెందిన గన్నవరం సెంటర్‌ను మీడియా, యూట్యూబ్ ఛానళ్లు ప్రజలకు చూపించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు, సెటిల్‌మెంట్లు, మట్టి దోపిడీ, చెరువుల ఆక్రమణలు, భూ సమస్యలు పెరిగాయని ఆరోపించారు. 22-ఏ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు న్యాయం చేశామని, మర్లపాలెంతో పాటు పలు గ్రామాల భూ సమస్యలను పరిష్కరించామని చెప్పారు. పోలవరం--ఏలూరు కాలువ అనుసంధానానికి రూ.38 కోట్ల నిధులు తీసుకురావడంలో కృషి చేశానన్నారు. రెండు అన్న క్యాంటీన్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మంది పేదలకు వైద్య సహాయం అందించామని, గతంలో రాజకీయ కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరమైన అర్హులకూ ఇప్పుడు న్యాయం జరుగుతోందన్నారు. దేవాదాయ భూముల పరి రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సీతారామస్వామి దేవస్థానం భూములను కాపాడి వెలగపూడిలో 6,500 గజాల భూమి కేటాయించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. తనకు అత్యంత సంతృప్తినిచ్చిన కార్యక్రమాల్లో ఇదొకటని పేర్కొన్నారు. నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. అందులో భాగంగా జూలై 15 న గన్నవరంలో హెచ్‌సీఎల్ సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే ఉచితంగా ఈ తరహా శిక్షణ అందించే అరుదైన కేంద్రంగా ఇది నిలుస్తుందన్నారు. ఇంజినీరింగ్, బీఎస్సీ, బీకాం తదితర కోర్సులు పూర్తి చేసిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శిక్షణ అనంతరం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ప్రముఖ ఐటీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని గత ప్రభుత్వ హయాంలో హెచ్‌సీఎల్ సీఎస్ఆర్ నిధులను తమ నియోజకవర్గాలకు మళ్లించారని విమర్శించారు. ప్రస్తుతం ఆ నిధులను గన్నవరం అభివృద్ధికే వినియోగిస్తున్నామని, వెయ్యి మొక్కలతో గన్నవరాన్ని పచ్చదనంతో నింపే కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో గతంలో జరిగిన అక్రమ మట్టి తవ్వకాల కారణంగా 53 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు రాష్ట్రాన్ని కలిచివేశాయని అన్నారు. చెరువుల ఆక్రమణలు, అక్రమ తవ్వకాలపై జరుగుతున్న విచారణల్లో జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని, అవసర మైతే మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గత రెండేళ్లలో గన్నవరం నియోజకవర్గ సమస్యల పై అసెంబ్లీలో రెండు గంటల 42 నిమిషాల పాటు మాట్లాడినట్లు తెలిపారు. అమరావతి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 76 మంది నిర్వాసితులకు ఫ్లాట్లు కేటాయించారని, ఇంకా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గన్నవరం అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం మాత్రమే కాదని, యువతకు ఉద్యోగాలు, పరిశ్రమలు, నాణ్యమైన విద్య, వైద్యం, ఆధునిక మౌలిక వసతులు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే అన్నారు. గతంలో జరిగిన అవినీతి, అక్రమాలకు పూర్తిగా ముగింపు పలికి పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించాలని, కనీసం 95 శాతం స్థానాల్లో విజయం సాధించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ గన్నవరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో స్వర్ణలత, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆకుల జయసత్య, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, బుద్ధవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బొప్పూడి ప్రవీణ్, కొమ్మురాజు సుధీర్, ఎన్ ఎస్ పి లెఫ్ట్ మెయిన్ కెనాల్ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, జనసేన పార్టీ నాయకులు చిమటా రవివర్మ, పట్చిపాల లక్ష్మణరావు, స్థానిక టీడీపీ నాయకులు జాస్తి శ్రీధర్, గొంది నరేంద్ర, బడుగు ఝాన్సీ, చోడవరపు ధర్మారావు, కొసరాజు రాంబాబు, గొంది శివకోటేశ్వరరావు, కారంపూడి సాంబశివరావు, నెట్టెం అనిల్, షేక్ కరీముల్లా, షేక్ చాన్ భాష (టైలర్), నక్కా సుబ్బారావు, కర్నాటి నాగార్జున, జిల్లా టీడీపీ నాయకులు కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, జొన్నలగడ్డ సుధాకర్, నియోజకవర్గ టీడీపీ నాయకులు మోదుగుమూడి సత్యనారాయణ, మేడేపల్లి రమ, బుస్సే సరిత, జాస్తి రేణుక, బుస్సే నాగప్రసాద్, కొసరాజు సాయి, అన్నే హరికృష్ణ, చల్లగాలి సునీల్, జాస్తి మురళి, ముద్రబోయిన శ్రీనివాసరావు, యనమదల సతీష్, సవలం దినేష్, బోయపాటి మురళి కృష్ణ, కంచర్ల సూర్య, ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి, పాలడుగు మల్లికార్జునరావు, చిలకపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సురక్షిత మైన తాగునీరు అందించడమే లక్ష్యం.



**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 01:** జిల్లాలో జల జీవన్ మిషన్--2.0 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి ఇంటికి సురక్షిత మైన తాగునీరు అందించేందుకు

- జల జీవన్ మిషన్--2.0 అమలును సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి.
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు.

గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య సేవలను మరింత మెరుగు పరచడం లక్ష్యంగా జిల్లా జల పారిశుధ్య కమిటీ (డిడబ్ల్యూఎస్ఎం) సమన్వయ సమావేశం బుధవారం



సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరా, నీటి నాణ్యత, పారిశుధ్య పరిస్థితుల పై సమగ్రంగా సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జల జీవన్ మిషన్--2.0 కార్యక్రమం లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్య మైన తాగునీటిని అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) కార్యనిర్వాహక ఇంజనీరు జల జీవన్ మిషన్--2.0 విధానాలు, లక్ష్యాలను వివరించారు. ప్రతి ఇంటికి సురక్షిత మైన తాగునీరు అందించడం, తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం, నీటి వనరుల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా లోని గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నీటి సరఫరా, పారిశుధ్య కమిటీలు (విడబ్ల్యూఎస్సి)ను బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయి కమిటీలతో సమన్వయాన్ని పెంచి జల జీవన్ మిషన్ లక్ష్యాలను విజయవంతంగా సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణాధికారి నారాయణ మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజనీరు అనిల్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, డీడబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశం లోనే అత్యధిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

- నియోజకవర్గంలో 41,500 మందికి 18.23 కోట్ల పంపిణీ.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు.







**కొత్తపేట, పెన్ సత్తా, జులై 01:**పింఛన్ల పంపిణీలో దేశం లోనే ఆదర్శ విధానం అమల్లో ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం వాడపాలెంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో దేశం లోనే అత్యధిక పింఛన్ మొత్తం అందిస్తున్న రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అన్నారు. నియోజకవర్గంలో నేటి నుంచి కొత్తగా స్పౌజ్ కేటగిరీలో 73 పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ కూటమి పాలన వచ్చాక 60 వేల కోట్ల రూపాయలు పింఛన్ల పంపిణీ కోసం ఇప్పటివరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఒకటో తేదీన సెలవు ఉంటే 31 వ తేదీనే పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. కొత్తవారికి అర్హులకు రాబోయే రోజుల్లో నూతనంగా పింఛన్లు అందిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్ల కాలం తీసుకున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పింఛన్ ను రూ.4 వేలకు, అలాగే వికలాంగులకు రూ.6 వేలు, బెడ్ రెస్ట్ పేషెంట్లకు రూ.15 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. అర్హులందరికీ నూతన పింఛన్లు అందించడానికి త్వరలోనే కార్యాచరణ మొదలవుతుందన్నారు.

# జనసేన పార్టీ సారధుల సమాచార సేకరణ ప్రక్రియలో వంశీకృష్ణ














**శ్రీకాకుళం, పెన్ సత్తా, జులై 01:**జనసేన పార్టీ సారధుల సమాచార సేకరణ ప్రక్రియలో మూడో రోజు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్. జనసేన పార్టీ సంస్థాగత బలోపేతం లక్ష్యంగా చేపట్టిన పార్టీ సారధుల సమాచార సేకరణ, పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మూడో రోజు శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులు, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, క్షేత్రస్థాయిలో సమర్థవంత మైన నాయకత్వాన్ని గుర్తించడం, అర్హులైన వారికి పార్టీ బాధ్యతలు అప్పగించడమే ఈ సమాచార సేకరణ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ దరఖాస్తులను సమర్పించారు. జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు.

# అంగన్‌వాడీ పోస్టుల నియామక ఇంటర్వ్యూలను పారదర్శకంగా నిర్వహించాలి.




జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 01:** జిల్లాలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఎంపిక కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్, సీడీపీవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ నియామక ప్రక్రియ పై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 30 అంగన్‌వాడీ వర్కర్ పోస్టులు, 206 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలను ఈ నెల 21 వ తేదీన అనకాపల్లి డివిజన్‌లో, 23 వ తేదీన నర్సీపట్నం, అడ్డురోడ్డు డివిజన్‌లలో నిర్వహించాలని ఎంపిక కమిటీ సభ్యులను ఆదేశించారు.

ఇంటర్వ్యూల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పిస్తూ ఎంపిక ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇంటర్వ్యూల నిర్వహణకు అవసర మైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి, సంబంధిత అధికారులు, సీడీపీవోలు, ఎంపిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారుల 'రోల్ ప్లే' అద్భుతం.

కిండర్ ఐలాండ్ స్కూల్లో ఘనంగా డాక్టర్స్ డే

**ధర్మవరం, పెన్ సత్తా, జూలై 01:**ధర్మవరం పట్టణం లోని ప్రముఖ విద్యాసంస్థ ది కిండర్ ఐలాండ్ ప్రీ స్కూల్లో బుధవారం నేషనల్ డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజానికి వైద్యులు అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ, చిన్నారుల్లో వైద్య వృత్తి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో చిన్నపాటి ఆసుపత్రి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్నారులే డాక్టర్లు, రోగుల పాత్రలు పోషిస్తూ చేసిన రోల్ ప్లే ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. స్టెతస్కోప్‌లు ధరించి చిన్నారులు తోటి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా నటించి సందడి చేశారు. ఆసుపత్రిలో వైద్యులు రోగులను ఎలా పరీక్షిస్తారు, ఎలా సేవలందిస్తారో పిల్లల చేత ప్రాక్టికల్‌గా ప్రదర్శించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా పిల్లలకు వైద్యుల ప్రాముఖ్యత, వారు సమాజానికి అందిస్తున్న సేవలను సులభంగా అర్థమయ్యేలా వివరించాం. అలాగే ఆరోగ్య పరి రక్షణ, వైద్య రంగం పట్ల చిన్నారుల్లో అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ముద్దు ముద్దు మాటలు, డాక్టర్ల వేషధారణలో చేసిన ప్రదర్శనలు అందరినీ విశేషంగా అలరించాయి.





# అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి.



జూలై 10న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన

**నక్కపల్లి, పెన్ సత్తా, జూలై 01:** అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. బుధవారం నక్కపల్లి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఈనెల 10న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టబోతున్న కరపత్రాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు నేటికీ అతి తక్కువ గౌరవ వేతనాలతో పనిచేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా పథకాలను కూడా అమలు చేయడం లేదని ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ సిబ్బంది జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలకు రూ.26,000 కనీస వేతనం, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతతో పాటు ఇతర హక్కులను వెంటనే అమలు చేయాలని యూనియన్ డిమాండ్ చేస్తోందని తెలిపారు.

ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిర్వహించే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు ఎం దుర్గారాణి, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

ప్రభుత్వాలు అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం అవుతాయని యూనియన్ హెచ్చరించింది.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రాజేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మి , రవణమ్మ ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి




- విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు ఇవ్వాలి
- ఎం ఈ వో 2 రుత్తల నాగన్న దొర

**నక్కపల్లి, పెన్ సత్తా జూలై 01:** ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖ అధికారి ఆర్. నాగన్న దొర అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులందరికీ రుచికరమైన భోజనం అందించడంతో పాటు సీజనల్ వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీటిని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాలతో పాటు బాలికోన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారమే వండి వడ్డించాలన్నారు. చిన్నారులతో పాటు భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనం రుచికరంగా ఉంటుందా,లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. ప్రతీ ఉపాధ్యాయులు భోజనం రుచి చూసి సంతృప్తి చెందిన తరువాత మాత్రమే వడ్డించాలని ఫీడ్ బ్యాక్ పూరించడం తప్పనిసరి అని ఆయన తెలిపారు. వర్షాకాలం సమీపించిన కారణంగా విష సర్పాలు పరిసరాలులో తిరగకుండా వంటగది ,భోజనశాలలతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి , నళిని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2,51,772 మందికి రూ.106.85 కోట్లు విడుదల.

ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.




**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 01:** ప్రతి లబ్దిదారునికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు సక్రమంగా అందేలా పంపిణీ పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం శంకరం, గ్రామం ఎస్సీ కాలనీ లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్దిదారుల ఇంటికి వెళ్లి పించన్లు అందించారు. వితంతులకు, వృద్ధులకు పింఛన్లను కలెక్టర్ స్వయానా పంపిణీ చేశారు. పింఛన్లు పంపిణీ విధానం పై ఆరా తీసి సక్రమంగా సకాలంలో అందుతున్నది, లేనిది లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న పింఛన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 2,51, 772 మంది లబ్ధిదారులకు రూ.106.85 కోట్లు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధి, 24 గ్రామీణ మండలాల్లో ఉదయం 5 గంటల నుంచే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. శతశాతం పెన్షన్లు పంపిణీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనకాపల్లి పి. ఆశాజ్యోతి, ఏపీడిఓ జి.డైసీ, పంచాయతీ సెక్రెటరీ సంతోషిని, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాంసం, చేపల దుకాణాల పై దాడులు.




**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 01:**బుధవారం నగరంలో మద్దిలపాలెం, ఎంవీపీ కాలనీ, ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో లీగల్ మెట్రాలజీ అధికారుల ప్రత్యేక దాడులలో భాగంగా చేపలు, మాంసం దుకాణాల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో చాలా వరకు చట్ట బద్ధముగా ఉన్నవని, కొంతమంది అవగాహన లేక ప్రభుత్వ ముద్రలు, సీళ్లు లేకుండా తూనిక యంత్రములు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అదే విధంగా కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా తూకం లో మోసం చేస్తున్నట్లు గుర్తించి మొత్తం 5 కేసులు నమోదు చేశారు. తనిఖీ సమయంలో అక్కడున్న వినియోగదారులకు తూకంలో జరిగే మోసాలను తెలియపరిచి కొనుగోలులో మోసపోకుండా అవగాహన పరిచారు. ఈ సందర్బంగా ఇన్స్పెక్టర్ యం. దామోదర నాయుడు మాట్లాడుతూ వ్యాపారస్థులు ఎవ్వరూ ఉద్దేశ్యపూర్వక మైన మోసాలకు పాల్పడవద్దని, యం.ఆర్.పి కు మించి ప్యాకెజీలు విక్రయించరాదనీ హెచ్చరించారు. వినియోగదారులు తూకంలో లేదా కొలతలో ఎవరైనా మోసాలు చేసినట్లు గుర్తించినట్లయితే 1967 నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## సోమలింగపాలెంలో విశాఖ డైరీ నూతన పాలకవర్గం ఏకగ్రీవం.

ముగ్గురికి ఐదేళ్ల పాటు చైర్మన్ బాధ్యతలు.



**యలమంచిలి, పెన్ సత్తా, జులై 01**: మున్సిపాలిటీ పరిధి లోని సోమలింగపాలెం గ్రామంలో విశాఖ డైరీ నూతన పాలకవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పెద్దలు కర్రి శివ, కర్రి ఝాన్సీ, యల్లపు గోపి, వేగి ఆదినారాయణ, కర్రీ వరబాబు, యల్లపు పరమేశ్వర రావు, కర్రీ విశ్వేశ్వరరావు, ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఐదేళ్ల కాలానికి ముగ్గురు సభ్యులను రొటేషన్ పద్ధతిలో చైర్మన్ లుగా వ్యవహరించేలా గ్రామ పెద్దలు నిర్ణయించారు. 2026 నుండి 2027 వరకు బొద్దపు రమణ, 2027 నుండి 2029 వరకు కర్రి సత్యనారాయణ,
2029 నుండి 2031 వరకు కర్రి పరమేశ్వర రావు వ్యవహారిస్తారని కర్రి శివ తెలిపారు. విశాఖ డైరీ ద్వారా పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర, బోనస్ అందేలా నూతన పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, పాల సేకరణ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదిన వేడుకలు

- రక్తదాన దాతలను అభినందించిన హోం మంత్రి అనిత






**నక్కపల్లి,పెన్ సత్తా జూలై 01:**పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదిన వేడుకలు నక్కపల్లిలో బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వెంకటేష్ జన్మదిన వేడుకలకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనితతో కలిసి వెంకటేష్ కేక్ కట్ చేసి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను సందడిగా జరుపుకొన్నారు. అనంతరం వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సందర్శించారు. రక్తదానం చేస్తున్న దాతలను మంత్రి అనిత అభినందించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని మంత్రి అనిత ఆకాంక్షించారు. వెంకటేష్ కు స్థానిక నాయకులతో పాటు నియోజకవర్గంలో ముఖ్య నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గంలో జనసేన సంస్థాగత నిర్మాణ ప్రక్రియకు ఊపు.

- మూడో రోజు కూడా భారీగా దరఖాస్తులు..
- పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ.







**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 01:** పార్లమెంటరీ నియోజకవర్గంలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం లోని దస్పల్లా హోటల్‌లో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణ సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో మూడో రోజు సమాచార సేకరణ కార్యక్రమం నిర్వహించారు.


ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు, మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ హాజరై సమాచార సేకరణ కమిటీ సభ్యులకు పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వివిధ సంస్థాగత పదవుల కోసం కార్యకర్తల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మూడో రోజు కూడా పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వివిధ పదవుల కోసం దరఖాస్తులు సమర్పించడం పార్టీ పై వారికి ఉన్న విశ్వాసం, నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. సమర్పించిన దరఖాస్తులను సమాచార సేకరణ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, నియోజకవర్గ పరిశీలకులతో వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంటర్వ్యూల అనంతరం అభ్యర్థుల బయోడేటాలను జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించి, పార్టీ మార్గదర్శకాల మేరకు తుది ఎంపిక ప్రక్రియ చేపడతామని వెల్లడించారు.

ఎంపిక ప్రక్రియలో భాగంగా ప్రతి కార్యకర్తతో వ్యక్తిగతంగా మాట్లాడి, పార్టీ కోసం వారు చేసిన సేవలు, ఉద్యమాల్లో పోషించిన పాత్ర, ప్రజలతో వారి అనుబంధం, నాయకత్వ లక్షణాలు, సంస్థాగత సామర్థ్యాన్ని సమగ్రంగా పరిశీలిస్తున్నామని కొణతాల రామకృష్ణ తెలిపారు. పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభించేలా పూర్తిస్థాయి పారదర్శకతతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు. అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ నిర్వహించిన ప్రత్యక్ష (లైవ్) వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కొణతాల రామకృష్ణ, విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గంలో కొనసాగుతున్న సమాచార సేకరణ, ఇంటర్వ్యూ ప్రక్రియ సుమారు 500 మంది జనసైనికులు పెట్టుకున్నారని వివరాలను పార్టీ అధిష్ఠానానికి నివేదించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణ సమాచార సేకరణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవ్వ, తాతలకు కొండంత అండ ముఖ్యమంత్రి చంద్రబాబు





**మునగపాక, పెన్ సత్తా, జులై 01:** మండలం, మూలపేట పంచాయతీ గంగాదేవి పేట గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మునగపాక మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. చంద్రబాబు అంటే సంక్షేమం, సంక్షేమం అంటే చంద్రబాబు పేద ప్రజలు కళ్ళల్లో ఆనందం చూడడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, అనేక మైన సంక్షేమ కార్యక్రమాలు మొదలైనవి జరిగితే, గత ప్రభుత్వంలో గుంతల రోడ్లు వలన ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికి తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్లన్నీ పూర్తి చేయడం ద్వారా ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో ప్రజలు, కార్మికులు, రైతులను అడిగితే చెపుతారాన్నారు. అందరూ ప్రభుత్వ పనితీరు పై చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అరాచకాల మధ్య రాష్ట్రం దివాలా అయ్యింది అన్న సంగతి ప్రతి గ్రామంలో ప్రతి పౌరుడు కి తెలుసు. ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులు అధికంగా వస్తున్నాయి అన్నారు. యువతకు ఉద్యోగులు రావడం, గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తవడం, రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పురోగతి చెందుతుంది అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ కృషి ఎంతగానో దోహదపడుతుందని దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అవ్వని రోడ్, అచ్చుతాపురం టు అనకాపల్లి బైపాస్ వరకు రోడ్ శరవేగంగా అభివృద్ధి చెందింది అంటే అది ఎమ్మెల్యే కృషి వలనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీ డి పి నాయకులు కాండ్రేగుల నాగేంద్ర, అవ కాలువ చైర్మన్ అడారి ఆనంద్ సన్యాసి నాయుడు, కాండ్రేగుల గాంధీ, అడారి జనార్ధన్ రావు, కొలుసు వెంకట అప్పారావు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి ఎం.పీ.







దేశభక్తి, జాతీయ సమైక్యతే శ్యామా ప్రసాద్ ముఖర్జీ సందేశం.

దేశసేవకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలి.

వందే మాతరం, జనగణమన ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా నేర్చుకోవాలి.

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 01:**శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలను యువత చిరకాలం గుర్తుంచు కోవాలి అని విద్యార్థులకు తెలిపిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి పక్షోత్సవాల సందర్భంగా బుధవారం భారతీయ జనతా యువ మోర్చా, మహిళా మోర్చా ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం లోని సత్యా గ్రాండ్ హోటల్‌లో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సి.ఎం. రమేష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత కోసం చేసిన త్యాగాలు, సేవలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని అన్నారు. ఈ పక్షోత్సవాల సందర్భంగా ఆయన ఆశయాలు, దేశభక్తి, జాతీయ సమైక్యతకు చేసిన కృషిని యువతకు తెలియజేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. దేశం కోసం సేవ చేసిన మహనీయులను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి విద్యార్థి "వందే మాతరం", "జనగణమన" లను తప్పనిసరిగా నేర్చుకుని దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి దేశం పట్ల బాధ్యతతో, అంకితభావంతో వ్యవహరిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేశాభివృద్ధికి తన వంతు సేవ అందిస్తానని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. దీనికి స్పందించిన విద్యార్థులందరూ చప్పట్లతో సంఘీభావం తెలుపుతూ దేశసేవకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిశిదా రాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, సుజాత, జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వర రావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, యువ మోర్చా అధ్యక్షులు శ్రీరంగం శ్రీనివాస్, అధిక సంఖ్యలో



విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి.

- పర్యావరణ హితంగా ప్రతి ఒక్కరూ జీవించాలి
- శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలి
- దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ.








**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 01:**
ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం విశాఖపట్నం లోని పెందుర్తి మండలం పెద్ద గాడి దగ్గర ఉన్న సంకల్ప కళా గ్రామంలో వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. శీతోష్ణస్థితి వేడెక్కుతున్న నేతృత్వంలో విత్తనాల బంతులు చేయడం ద్వారా సామాజిక వనాలు పెంచుదాం అన్నారు. దేశీయ విత్తనాలు పరిరక్షణకు కృషి చేయాలి అని కోరారు. అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఆకుల చలపతిరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని పేర్కొన్నారు. విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదాం అన్నారు. ప్రకృతి వనరుల పరిరక్షణ మాన బాధ్యత అని వివరించారు. తాము చాలా కాలంగా విత్తనాల బంతులు తయారు చేయడం జరుగుతోంది అని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, సంకల్ప కళా గ్రామం ప్రతినిధి జమీలియా, కాగజ్ అవర్ కళా సంస్థ వ్యవస్థాపకులు సృష్టి, ప్రకృతి రైతు కొటాన నరేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విత్తనాల బంతులు తయారు చేయడం జరిగింది.

